


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

బుధవారం 09 జులై 2025 పేజీలు 06

ఆదిలాబాద్

మంచిర్యాల
నిర్మల్ - కొమరం భీం
ఆసిఫాబాద్


# వర్షాకాలం వ్యాధుల భయం





- సీజనల్ రోగాలతో అప్రమత్తత అవసరం
- కలుషిత నీరు, అపరిశుభ్ర ఆహారం తీసుకోవద్దు
- పరిసరాల పరిశుభ్రత తప్పనిసరి
- అప్రమత్తతోనే సంపూర్ణ ఆరోగ్యం
- వ్యాధి సోకితే రోగులు వెంటనే చికిత్స పొందాలి

2లో

# సరిపడినంత ఇసుకను అందుబాటులో ఉంచుకోవాలి



**- జిల్లా కలెక్టర్ అభిలాష**

**నిర్మల్ ప్రతినిధి,సూర్య మేజర్ న్యూస్**

ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ అవసరాలకు సరిపడినంత ఇసుకను అందుబాటులో ఉంచుకోవాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. మంగళవారం సాయంత్రం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జిల్లాలో ఇసుక లభ్యత, వివిధ నిర్మాణాలకు ఇసుక సేకరణ, ఇసుక అక్రమ రవాణా నియంత్రణ, భూ భారతి చట్టం, సిఎంఆర్ డెలివరీ, రేషన్ కార్డులు, తదితర అంశాలపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, వచ్చే సంవత్సరం మార్చి నెల వరకు వివిధ ప్రభుత్వ నిర్మాణాలకు అవసరమగు ఇసుక అంచనా అవసరాల నివేదికలను పంపాలన్నారు. త్వరలోనే రాష్ట్ర వ్యాప్తంగా ఇసుక బజార్ లను ఏర్పాటు చేసి, ఆన్ లైన్ విధానంలో విక్రయాలను చేపట్టనున్నట్లు తెలిపారు. ఆన్ లైన్ ఇసుక విక్రయాల విధానం అమలుతో ఇసుక సేకరణలో పారదర్శకత పెరుగుతుందని అన్నారు. దీనికి సంబంధించి ఇసుక నిల్వ ఉంచుటకు తహసిల్దార్లు స్థలాలను గుర్తించాలని అన్నారు. ( మిగితా...2లో )

# ప్రతి ఒక్కరు బాధ్యతగా మొక్కలు నాటి సంరక్షించాలి

**- జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**

**జైపూర్ ,సూర్య మేజర్ న్యూస్ :** ప్రతి ఒక్కరు బాధ్యతగా మొక్కలు నాటి సంరక్షించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం జిల్లాలోని జైపూర్ మండలం పెగడపల్లి, టేకుమట్ల గ్రామాలలో ఏర్పాటు చేసిన వన మహోత్సవం 2025 కార్యక్రమంలో జిల్లా గ్రామీణాభివృద్ధి



అధికారి కిషన్, మండల తహశీల్దార్ వనజారెడ్డి,మండల పరిషత్ అభివృద్ధి అధికారి గుర్రం సత్యనారాయణ, విద్యార్థులతో కలిసి హాజరై మొక్కలు నాటారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వన "మహోత్సవం- 2025 కార్యక్రమంలో భాగంగా ప్రతి ఒక్కరు బాధ్యతగా మొక్కలు నాటి సంరక్షించాలని తెలిపారు. మొక్కలు నాటి వృక్షాలుగా అభివృద్ధి చెందితే వాతావరణ సమతుల్యత కాపాడటంతో పాటు భావి తరాలకు సహజ సిద్ధమైన మంచి పర్యావరణాన్ని అందించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లాకు కేటాయించిన లక్ష్యాలను ఆయా శాఖల అధికారులు పూర్తి స్థాయిలో సాధించే విధంగా సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. ( మిగితా...2లో )

# భారీ వర్షాల దృశ్య ప్రజల సౌకర్యం కంట్రోల్ రూమ్ ఏర్పాటు

**- జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే**

**ఆసిఫాబాద్ ప్రతినిధి, సూర్య మేజర్ న్యూస్**

ప్రస్తుతం జిల్లాలో నెలకొన్న వర్ష పరిస్థితుల దృష్ట్యా జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సముదాయంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని లోతట్టు ప్రాంతాలు, వరద ప్రభావిత ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారించి వరద పరిస్థితులను ప్రజలకు ముందస్తుగా తెలియజేసి సురక్షిత ప్రాంతాలకు తరలించే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ప్రజల ప్రాణ, ఆస్తుల రక్షణ దిశగా అధికార యంత్రాంగం



అప్రమత్తంగా ఉందని, ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ రక్షణ చర్యలతో సిద్ధంగా ఉన్నామని, పునరావాస కేంద్రాల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఈ నేపథ్యంలో ప్రజల సౌకర్యార్థం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సముదాయంలో కంట్రోల్ రూమ్ నం.8500844365 నెంబర్‌ను ఏర్పాటు చేయడం జరిగిందని, సహాయం, ఇతర సౌకర్యాల కోసం ప్రజలు సంప్రదించవచ్చని, 24 గంటలు అందుబాటులో ఉంటామని, ప్రజలు ఆందోళన చెందవలసిన అవసరం లేదని తెలిపారు.

# బోథ్ రెసిడెన్షియల్ స్కూల్ ని సందర్శించిన కలెక్టర్ రాజర్షి షా

**ఆదిలాబాద్ (బోథ్) 8,సూర్య మేజర్ న్యూస్:** ఆరోగ్య పాఠశాల కార్యక్రమంలో భాగంగా బోథ్ రెసిడెన్సియల్ స్కూల్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమం లో ముఖ్య అతిథిగా కలెక్టర్ పాల్గొని, గ్రంథాలయం, విద్యార్థుల సిక్ రూం ను పరిశీలించడం జరిగింది జఅలాగే బోథ్ లో నిర్మిస్తున్న వంద పడకల ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేసి నిర్మాణ పనుల గురించి కాంట్రాక్టర్ ని అడిగి పనుల గురించి తెలుసుకున్నారు అలాగే రోగులను పరామర్శించి వైద్య సేవల గురించి తెలుసుకున్నారు.



# నిషేధిత గడ్డి మందు పట్టివేత

**వాంకిడి జూలై 8,సూర్య మేజర్ న్యూస్**

అక్రమంగా తరలిస్తున్న నిషేధిత గడ్డి మందును సోమవారం రాత్రి వాంకిడి పోలీసులు పట్టుకున్నారు. ఎస్సై ప్రశాంత్ తెలిపిన వివరాల ప్రకారం.. పోలీస్ స్టేషన్ శివారులో ఏఎస్సై పోషెట్టి ఆధ్వర్యంలో వాహనాల తనిఖీలు నిర్వహిస్తుండగా మహారాష్ట్ర వైపు నుంచి ఆసిఫాబాద్ వైపుకు అనుమానస్పదంగా ద్వీచక్రవాహనంపై వెళ్తున్న మంచిర్యాల జిల్లా భీమిని మండలానికి చెందిన ఇందూరి అశోక్, ఇందూరి చంద్రశేఖర్లను ఆపి తనిఖీ చేశారు. దీంతో వారి వద్ద ప్రభుత్వం నిషేధించిన 40 లీటర్ల గడ్డి మందు లభించింది. వ్యవసాయ విస్తరణ అధికారి అరుణ్ సమక్షంలో పంచనామ నిర్వహించి ఇద్దరిపై కేసే నమోదు చేసినట్లు ఎస్సై పేర్కొన్నారు.



# ఇద్దరు ప్రభుత్వ ఉద్యోగుల అరెస్టు, రిమాండ్

**-డిఎస్పి ఎల్ జీవన్ రెడ్డి**

**ఆదిలాబాద్,సూర్య మేజర్ న్యూస్**

జిల్లాలో రెవెన్యూ అధికారులు కేటాయించినట్లుగా నకిలీ పత్రాలను సృష్టించి ప్లాటును విక్రయించి మోసానికి పాల్పడిన ఘటన వెలుగులోకి వచ్చింది. ఫిర్యాదు దారురాలు ఠాకూర్ రూపరాణి ఫిర్యాదు మేరకు ఆదిలాబాద్ ఒకటో పట్టణ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.




ఈ ఘటనలోఆదిలాబాద్ డిఎస్పీ ఎల్ జీవన్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం, నిర్మల్‌కు చెందిన ఠాకూర్ రూపరాణి (44) భర్త ఠాకూర్ రవీందర్ సింగ్ పంచాయతీరాజ్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీరింగ్ జిల్లా పరిషత్ ఆదిలాబాద్‌లో రికార్డు అసిస్టెంట్‌గా పనిచేసేవారు. ఈ క్రమంలో ఆయనకు కొండూరి గంగాధర్ అనే నాల్గవ తరగతి ఉద్యోగి పరిచయమయ్యాడు. గంగాధర్, సర్వే నంబర్ 346, ప్లాట్ నంబర్ 179, అటెండర్స్ కాలనీ, ఆదిలాబాద్ లో ఎంప్లాయిమెంట్ ఆఫీసులో సీనియర్ అసిస్టెంట్ దేవల్ల గోవర్ధన్ పేరు మీద ఒక ప్లాటు అమ్మకానికి ఉందని రవీందర్ సింగ్‌కు తెలిపాడు.నిజానికి ఈ ప్లాటు 1996 సంవత్సరంలో ప్రభుత్వం తహసిల్దార్ ద్వారా అమీరుద్దీన్ అనే వ్యక్తికి కేటాయించినట్లుగా రెవెన్యూ అధికారులు నిర్ధారించారు. ఈ ప్లాటను 2006లో రూపరాణి, ఆమె భర్త ఆ ప్లాటును చూసి నచ్చడంతో, కె. గంగాధర్, డి. గోవర్ధన్ సమక్షంలో రూ. 65,000/- చెల్లించారు. ( మిగితా...2లో )

సూర్య www.suryaa.com


# వర్షాకాలం.. వ్యాధుల భయం

**- సీజనల్ రోగాలతో అప్రమత్తత అవసరం - కలుషిత నీరు, అపరిశుభ్ర ఆహారం తీసుకోవద్దు - పరిసరాల పరిశుభ్రత తప్పనిసరి - అప్రమత్తతోనే సంపూర్ణ ఆరోగ్యం - వ్యాధి సోకితే రోగులు వెంటనే చికిత్స పొందాలి**

**లక్షెట్టిపేట, జులై 08,సూర్య మేజర్ న్యూస్**

ప్రత్యేక కథనం:

ఎండ కాలం ముగిసింది. వర్షాకాలం వచ్చింది. వానలు భారీగా కురియకున్నా అడపాదడప కురిసే వర్షాలతో వచ్చే కొత్త నీరు, లోపించే పారిశుధ్యంతో వివిధ రకాల వ్యాధులు వస్తాయి. వైరల్ జ్వరాలు, మలేరియా, డయేరియా, డెంగీ వంటి వ్యాధులు ప్రబలుతాయి. ఇటువంటి పరిస్థితుల్లో ప్రజలు జాగ్రత్తలు పాటించాలని వైద్యులు సూచిస్తున్నారు.

## వ్యాధి లక్షణాలు ...

నీళ్ల విరేచనాలు, వాంతులు, కడుపునొప్పి అతిసార ప్రధాన లక్షణాలు. రోజుకు మూడు అంత కంటే ఎక్కువసార్లు విరేచనాలైతే అతిసారగా నిర్ధారిస్తారు. ఇది బాక్టీరియా వల్లగానీ, వైరస్ వల్లగానీ వస్తుంది. వాంతులు, విరేచనాలు, కడుపు నొప్పి, దాహం, నోరెండిపోవడం వంటి లక్షణాలుంటాయి. జీర్ణాశయం, పేగుల ఇన్ఫెక్షన్తో వ్యాధి తీవ్రత పెరుగుతుంది. వాంతులు, విరేచనా లతో రోగి శరీరంలోని లవణాలను కోల్పోతాడు. వ్యాధి సోకిన వ్యక్తికి విపరీతంగా దాహం వేస్తుంది. గొంతు, నాలుక తడారుతాయి. కళ్లు మూసుకుపోవడం, చర్మం పొడిబారడం వంటి లక్షణాలుంటాయి. మూత్ర విసర్జన తగ్గుతుంది.

## వైరల్ ఫీవర్

వైరల్ జ్వరాన్ని సీజనల్ ఫీవర్ అని కూడా అంటారు. వాతావరణ మార్పులతో వైరల్ ఫీవర్ వస్తుంది. వ్యాధి నిరోధక శక్తి తక్కువగా ఉన్న వారు దీని బారినపడుతారు. జలుబు, దగ్గు, తరచూ తుమ్ములు, తలనొప్పి రావడం వైరల్ ఫీవర్ లక్షణాలు. డెంగ్యూ దోమకాటు వల్ల వస్తుంది. కీళ్ల నొప్పులు, ప్లేట్లెట్స్ పడిపోవడం, బలహీనత వంటి ఈ వ్యాధి లక్షణాలు.

## అతిసార (డయేరియా)

కలుషిత నీరు, కలుషితాహారం కారణంగా అతిసార వస్తుంది. హోటళ్లలో, టీకొట్టుల వద్ద, ఇళ్లలో అపరిశుభ్ర నీరు తాగడం, నిల్వ ఉంచిన, నాణ్యత లేని, కీటకాలు వాలిన ఆహారం తినడం వంటివి అతిసార(డయేరియా)కు కారణం. 'ఇ - కోలై' బ్యాక్టీరియా శరీరంలోకి ప్రవేశించడం వల్ల వ్యాధి వస్తుంది. నిల్వ ఉన్న, మురిగిన ఆహారం, రోడ్లపైన అమ్మే పదార్థాలు, స్వీట్లు, మురిగిన పండ్లు తిన్నా ఈ వ్యాధి సోకుతుందని వైద్యులు చెబుతున్నారు. రోగ నిరోధకత తక్కువగా ఉండే పిల్లలు, వృద్ధులు, మహిళలకు ఈ వ్యాధి ఎక్కువ వస్తుంది.

## టైఫాయిడ్...

తీవ్ర జ్వరం, విరేచనాలతో శరీరంలో ఉండే నీటి శాతం తగ్గి డిహైడ్రేట్ అవుతారు. దీనిని టైఫాయిడ్ లక్షణాలుగా గుర్తించాలి. ఆలస్యం చేయకుండా వైద్య చికిత్స చేయించుకోవాలి. క్యూలెక్స్ దోమ వలన పైలేరియా(బోధకాలు) వస్తుంది. జపనీస్ ఎన్సెఫలైటిస్ అనే వైరస్ సోకితే ఇది వ్యాప్తి చెందుతుంది. దీని వలన మెదడు వాపు సైతం వస్తుంది. దోమలు కుట్టకుండా జాగ్రత్తపడాలి.

## దోమకాటుతో మలేరియా...

మలేరియా ప్లాస్మోడియం అనే పరాన్న జీవి సంక్రమించిన ఆడ ఎనాఫిలిస్ దోమ కాటు ద్వారా వస్తుంది. దోమలు నీటనిల్వల్లో పెరిగి మలేరియాను వ్యాప్తి చేస్తాయి. ఈ దోమలు కుట్టడం ద్వారా ఏరు నుంచి పది రోజుల్లోపు ఒంటి నొప్పులతో కూడిన జ్వరం రోజు విడిచి రోజు వస్తుంది. వ్యాధి లక్షణాలు కన్పించిన వెంటనే వైద్యుడితో చికిత్స చేయించుకోవాలి.

## డెంగీతో తీవ్ర జ్వరం

దోమ కాటు ద్వారా ఆకస్మిక జ్వరం, నొప్పులు వస్తే అది డెంగ్ కావచ్చు. ఇది ఆడ ఈడిస్ దోమ కాటుద్వారా వస్తుంది. ఈ దోమలు ఎక్కువగా పగటిపూట కుడతాయి. దోమకాటుతో మూడు నుంచి 14 రోజుల్లో డెంగీ వస్తుంది. తీవ్ర జ్వరం, కీళ్లు, కండరాల నొప్పులు, వాంతులు అవుతాయి. కొందరికీ శరీరంపై దద్దులు, దిగుళ్ల నుంచి రక్తం కారుతుంది. అత్యవసర చికిత్స తీసుకోవాలి. కొందరికి ప్లేట్లెట్స్ ఎక్కించాల్సి వస్తుంది. గర్భిణులు, పిల్లలు, దీర్ఘకాలిక వ్యాధులున్న వారికి ప్రమాదం ఎక్కువ వెంటనే చికిత్స చేయించుకోవాలి.

## పచ్చ కామెర్లు

కాలేయ వాపు, కళ్లు పసుపుపచ్చగా మారడు, ఆకలి మందగించడం వంటి వాటిని పచ్చకామెర్ల వ్యాధిగా నిర్ధారిస్తారు. ఈ వ్యాధి సోకిన వారు ఆహార నియమాలు తప్పక పాటించాలి. వెంటనే వైద్య చికిత్స చేయించుకోవాలి. ఆలస్యం చేస్తే. ప్రాణహాని ఉంటుంది.

## తీసుకోవాల్సిన జాగ్రత్తలు..

మందులు వాడినా కొన్ని జాగ్రత్త తీసుకోవాలి. అతిసార సోకిన వారికి ఎక్కువగా ద్రవపదార్థాలివాలి. ఓఆర్ఎస్ పొడర్ను నీటిలో కలిపి తాగించాలి . గ్లూకోజ్ వాటర్, ఉప్పు, నిమ్మరం కలిపిన ద్రావకం, కొబ్బరి నీళ్లు, మజ్జిగ, పాలు, బార్లీ వంటి వాటిల్లో ఏదో ఒకటి తరచూ ఇస్తుండాలి. గంటకు రెండు లీటర్ల ద్రవపదార్థాన్ని రోగికి అందించాలి. ఇలా చేస్తే బ్యాక్టీరియా నశిస్తుంది. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి. కాచి చల్లార్చిన నీటినే తాగాలి. వేడి ఆహారమే తినాలి. వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలి.

ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ర్యాపిడ్ రెస్పాన్స్ టీమ్ను ఏర్పాటు చేశాం. సీజన్ తో సంబంధం లేకుండా ప్రతి ఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలి. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి. ఈ మూడు నెలలు ప్రతి ఆశా కార్యకర్త రోజుకు 50 ఇళ్లు తిరిగి ఫీవర్ సర్వే చేస్తారు.

### వైరస్, బ్యాక్టీరియాల వలన వ్యాధులొస్తాయి.

**- డాక్టర్. ఆకుల శ్రీనివాస్, ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్, లక్షెట్టిపేట.**



వైరస్, బ్యాక్టీరియాల వలన వ్యాధులొస్తాయి. వర్షాకాలంలో కాచి చల్లార్చిన నీటినే తాగాలి. వేడిగా ఉన్నప్పుడే ఆహారం తినాలి. నిల్వ ఆహారాన్ని ఏ కాలంలోనూ తినొద్దు. వంట పాత్రలపై మూతలు పెట్టకోవాలి. వ్యాధి వచ్చిన వెంటనే చికిత్స చేయించుకోవాలి.

# సరిపడినంత ఇసుకను అందుబాటులో ఉంచుకోవాలి

**- జిల్లా కలెక్టర్ అభిలాష**

మొదటి పేజీ తరువాయి...

ప్రభుత్వ నిర్మాణాలలో వినియోగించే గ్రానైట్, ఇతర మెటీరియల్ సేకరణకు జీరో పర్మిట్ విధానాన్ని అందుబాటులోకి తేనున్నట్లు చెప్పారు. జీరో పర్మిట్ అర్హత పొందేందుకు సంబంధిత గుత్తేదార్లు తప్పనిసరిగా ఎండిఎల్ లైసెన్సు పొందాలన్నారు. ఈ విధానంలో ప్రభుత్వం అనుమతించిన క్వారీల నుంచే నిర్మాణ ముడి పదార్థాలు పొందాలని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల కొరకు అవసరమగు ఇసుకను లభ్యంగా ఉంచుకోవాలని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ఇసుక కొరత రాకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. జిల్లాలో ప్రత్యేకించి ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ అవసరాల కోసం అదనపు ఇసుక రీచ్ లను గుర్తించాలని తెలిపారు.జిల్లాలో ఇసుక అక్రమ రవాణాను పూర్తి స్థాయిలో నియంత్రించాలని అధికారులను ఆదేశించారు. ఎప్పటికప్పుడు తనిఖీలు చేస్తూ, ఇసుక అక్రమ రవాణా చేసే వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. అన్ని మండలాల్లో ఇసుక ధరలు నియంత్రణలో ఉంచాలన్నారు. అనంతరం భూభారతి చట్టం అమలుపై తహసీల్దారులతో సమీక్షించారు. మండలాల వారిగా భూ భారతి గ్రామ రెవెన్యూ సదస్సులలో వచ్చిన దరఖాస్తులు, పూర్తి చేసిన ఆన్ లైన్ ప్రక్రియ, జారీ చేసిన నోటీసులు, పరిష్కరించిన భూ సమస్యల వివరాలను తహసిల్దార్లను అడిగి తెలుసుకున్నారు. ఇప్పటికే భూ సమస్యల దరఖాస్తుల ఆన్ లైన్ ప్రక్రియను పూర్తి చేశామన్నారు. తమ స్థాయిలో త్వరిత గతిన పరిష్కరించదగ్గ సమస్యలను వెంటనే పరిష్కరించాలన్నారు. నోటీసుల జారీ ప్రక్రియ వెంటనే పూర్తి చేయాలని పేర్కొన్నారు. దరఖాస్తుల పరిష్కారం ఓటిపి, ఈ కేవైసి ప్రక్రియ చేయడం కొరకు అర్జీదారులకు ముందుగానే సమాచారం ఇవ్వాలన్నారు.కస్టమ్ మిల్లింగ్ రైస్ (సిఎంఆర్) డెలివరీ ప్రక్రియను వేగంగా పూర్తి చేయాలని పేర్కొన్నారు. ఇప్పటి వరకు పూర్తిచేసిన, మిగిలి ఉన్న సిఎంఆర్ ప్రక్రియ కు సంబంధించి వివరాలను మిల్లుల వారిగా సమీక్షించారు. సిఎంఆర్ డెలివరీ వెనుకబడి ఉన్న మిల్లర్లకు నోటీసులు జారీ చేసి చట్ట ప్రకారం కేసులు నమోదు చేయాలన్నారు. రెవెన్యూ రికవరీ చట్టాన్ని ప్రయోగించాలని స్పష్టం చేశారు. మిల్లర్ల ఆస్తులను జప్తు చేసి, వేలం వేయాలని తెలిపారు. రేషన్ కార్డుల ఆమోదం ప్రక్రియ వెంటనే పూర్తి చేయాలని అన్నారు. మండలాల వారిగా రేషన్ కార్డుల ఆమోదం ప్రక్రియ వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. వివిధ రకాల పౌర సేవల ధృవీకరణ పత్రాల జారీలో ఆలస్యం చేయకూడదని తెలిపారు. కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ దరఖాస్తులను వెంట వెంటనే పరిశీలించి, పై స్థాయికి పంపాలని అన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, ఏడి మైన్స్, జియాలజి రవీందర్, పిడి హౌసింగ్ రాజేశ్వర్, భూగర్భజలాల శాఖ అధికారి శ్రీనివాస బాబు, జిల్లా పౌర సరఫరాల అధికారి రాజేందర్ , మేనేజర్ సుధాకర్, తహసిల్దార్లు, ఇంజనీరింగ్ శాఖల అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరు బాధ్యతగా మొక్కలు నాటి సంరక్షించాలి.

**- జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**

మొదటి పేజీ తరువాయి...

జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో పెగడపల్లి గ్రామంలో 1000 మొక్కలు, లేకుమట్ల గ్రామంలో 600 మొక్కలు నాటడం జరిగిందని తెలిపారు. అనంతరం మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించి తరగతి గదులు, వంటశాల, పరిసరాలను, పరిశీలించి తరగతి గదిలో విద్యార్థినులతో మాట్లాడి వారి వరనా సామర్థ్యాలను పరిశీలించారు. ప్రభుత్వం అన్ని ప్రభుత్వ పాఠశాలలు, వసతి గృహాలలో సకల సౌకర్యాలను కల్పించడం జరిగిందని తెలిపారు. ప్రతి పాఠశాలలో త్రాగునీరు, విద్యుత్, మూత్రశాలలు, ప్రహరీగోడ, వంటశాల ఇతర అన్ని మౌళిక సదుపాయాలు కల్పించడం జరుగుతుందని తెలిపారు. మెనూ ప్రకారం విద్యార్థులకు సకాలంలో పౌష్టికాహారాన్ని అందించాలని, ఆహారం తయారీ సమయంలో నిబంధనలు పాటించాలని, తాజా కూరగాయలు, నాణ్యమైన నిత్యావసర సరుకులను వినియోగించాలని, శుద్ధమైన త్రాగునీటిని అందించాలని తెలిపారు. విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని, వర్షాకాలం కావడంతో పాఠశాలలో పారిశుధ్య నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలని తెలిపారు. నూతనంగా నిర్మిస్తున్న కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయ భవన నిర్మాణ పనులను పరిశీలించి త్వరితగతిన పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మండల పంచాయతీ అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# ఇద్దరు ప్రభుత్వ ఉద్యోగుల అరెస్టు, రిమాండ్

**-డిఎస్పి ఎల్ జీవన్ రెడ్డి.**

మొదటి పేజీ తరువాయి..

2006 నవంబర్ 10న కె. గంగాధర్ మధ్యవర్తిత్వం వహించి దేవల్ల గోవర్ధన్ తో అమ్మకపు ఒప్పందం చేయించాడు. తరువాత రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్ నంబర్ 4433/06 ప్రకారం రూపరాణి పేరు మీద ప్లాటు రిజిస్టర్ అయింది.భర్తకు బదిలీ కావడంతో వారు నిర్మల్కు మారారు. ఆదిలాబాద్కు వచ్చినప్పుడల్లా తమ ప్లాటును చూసుకునేవారు. అయితే, ఇటీవల ఆ ప్లాటు వాస్తవానికి అమీర్ ఖాన్ కుమారుడు అహ్మద్ ఖాన్కు చెందినదని గుర్తించారు. నకిలీ పట్టా పత్రాలను అసలు పత్రాలుగా చూపించి తమను మోసం చేశారని బాధితురాలు ఫిర్యాదులో పేర్కొంది.రూపరాణి ఫిర్యాదు మేరకు ఆదిలాబాద్ పోలీసులు క్రైమ్ నంబర్ 409/2025 కింద భారతీయ శిక్షాస్మృతిలోని సెక్షన్ల కింద కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. ఈ ఘటనకు సంబంధించిన మరింత సమాచారం దర్యాప్తు పూర్తయిన తర్వాత వెల్లడిస్తామని పోలీసులు తెలిపారు. ఇదివరకే ఆదిలాబాద్ ఒకటో పట్టణ పోలీస్ స్టేషన్లో కొండూరి గంగాధర్ పై కేసు నమోదువై అరెస్ట్ అయి జైలుకు రిమాండ్ కు వెళ్లడం జరిగిందని తెలిపారు. ఈ కేసు నందు ప్రస్తుతం నిందితులు ఇద్దరు అరెస్టు అయి 14 రోజుల జ్యుడిషరీ రిమాండ్ కు తరలించడం జరిగిందని తెలిపారు. చట్టం దృష్టిలో ప్రతి ఒక్కరు సమానమే అని తప్పుచేసే ఎంతటి వారినైనా జిల్లా పోలీస్ యంత్రాంగం విడిచి పెట్టేది లేదని, అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటుందని హెచ్చరించారు. బాధితులు ఎవరైనా జిల్లా పోలీస్ యంత్రాంగాన్ని నిర్భయంగా సంప్రదించాలని చీటింగ్ చేసిన ఫోర్జరీ చేసిన వారిని జిల్లా పోలీసు యంత్రాంగం విడిచిపెట్టదని తెలిపారు.

# అక్రమంగా మహారాష్ట్రకు తరలిస్తున్న యూరియా

**బేల, జులై 8, సూర్య మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని హాకా సెంటర్ నుంచి మహారాష్ట్ర కు అక్రమంగా యూరియా బస్తాలను తరలిస్తున్న వాహనాన్ని సిరిసన్న గ్రామ రైతులు పట్టుకొని పోలీసులకు, వ్యవసాయ అధికారులకు సమాచారం అందించారు. రైతులు మాట్లాడుతూ ఇక్కడి రైతులకు ఏమో నిబంధనల పేరుతో ఇస్తున్నారని, మహారాష్ట్రకు ఎన్నైనా యూరియా బస్తాలను తరలిస్తున్నారని, ఇక్కడి రైతులు అడిగితే రెండు బస్తాల యూరియాల కంటే ఎక్కువ ఇవ్వడం లేదని, యూరియా కొరతతో రైతులు ఇబ్బందులు పడుతుంటే అక్రమంగా మహారాష్ట్రకు ఎలా తరలిస్తారని రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.హాకా సెంటర్ నిర్వాహకుడు పై పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినట్లు ఏడిఏ శ్రీధర్ తెలిపారు. మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ విచారణ చేపట్టి హాకా సెంటర్ లైసెన్స్ రద్దు చేసినట్లు పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డీఎస్పీ జీవన్ రెడ్డి మాట్లాడుతూ మహారాష్ట్ర ఆక్రమంగా తరలిస్తున్న యూరియా వాహనాలను పట్టుకోగా రెండు వాహనాల్లో 150 బస్తాల యూరియాఉందని అన్నారు. బేల వ్యవసాయ అధికారుల ఫిర్యాదు మేరకు హాకా సెంటర్ నిర్వాకుడు,రెండు వాహనాల డ్రైవర్ల పై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. ఎరువులను అక్రమంగా మహారాష్ట్రకు తరలిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.సీఐ సాయినాథ్, ఎస్సై నాగనాథ్, మండల వ్యవసాధికారి సాయి తేజ రెడ్డి, ఏ ఈ ఓ లు ఉమర్, సాయి, రమణ ఉన్నారు.

# నూతన ప్రభుత్వ ఆసుపత్రిని ఘనంగా ప్రారంభించబోతున్నాం

## - ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్సాగర్ రావు

**లక్షెట్టిపేట, జూలై 08, సూర్య మేజర్ న్యూస్:** ప్రభుత్వ ఆసుపత్రి ఈ నెల 13న ఘనంగా ప్రారంభించబోతున్నామని ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్సాగర్ రావు అన్నారు. మంగళవారం నూతనంగా నిర్మించబడుతున్న ప్రభుత్వ ఆసుపత్రిని పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ నెల 13న ప్రభుత్వాసుపత్రిని ప్రారంభించబోతున్నాం దీనికి ఆరోగ్య శాఖ మంత్రివర్యులు రాజ నరసింహ వారితో పాటు వివిధ శాఖల మంత్రులు పాల్గొంటారన్నారు. ప్రారంభోత్సవ ఏర్పాట్లతో పాటు అధికారులకు పలు సూచనలు చేశారు. అనంతరం దండేపల్లి మండలం లో పర్యటన చేసి తాళ్లపెట్ లో బహిరంగ సభ ఉంటుంది అని, ఎన్నడూ లేని విధంగా జిల్లాలో పెద్ద ఎత్తున మంత్రులు పాల్గొని ప్రభుత్వం ఆసుపత్రిని ప్రారంభిస్తారన్నారు. 13వ తేదీన ఉదయం 11 గంటల 30 నిమిషాలకు ప్రభుత్వ ఆసుపత్రి ప్రారంభోత్సవ కార్యక్రమం ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ గిరిజన కోఆపరేటివ్ ఆర్థిక అభివృద్ధి కార్పోరేషన్ చైర్మన్ కోట్నాక తిరుపతి, జిల్లా ఆర్టియే మెంబెర్ అంకతి శ్రీనివాస్, పట్టణ అధ్యక్షులు ఎండి ఆరిఫ్, మండల అధ్యక్షులు పింగళి రమేష్,జిల్లా ఉపాధ్యక్షులు చింత అశోక్ కుమార్, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ చెల్ల నాగభూషణం, డీసీహెచ్ కోటేశ్వర రావు, ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ ఆకుల శ్రీనివాస్, ఆసుపత్రి సిబ్బంది, ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా వై ఎస్ ఆర్ జయంతి వేడుకలు

## - కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆడే గజేందర్

**బోథ్ నియోజకవర్గం సూర్య మేజర్ న్యూస్:** మండలంలోని కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆడె గజేందర్ క్యాంప్ కార్యాలయంలో వైఎస్ఆర్ జన్మదిన వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. వైఎస్ ఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆడే గజేందర్ మాట్లాడుతూ వైఎస్ రాజశేఖర్ రెడ్డి అడుగుజాడల్లో నడుద్దామని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. అలాగే కాంగ్రెస్ పార్టీ మహా నాయకుడిని కోల్పోయిందని, వైఎస్ఆర్ మన మధ్య లేకపోవడం బాధాకరమని అన్నారు. వైఎస్ ఆర్ 108 అత్యవసర అంబులెన్స్ సేవలను పేద ప్రజలకు అందించిన ఘనత వైఎస్ఆర్ దే అని అన్నారు. ప్రతి ఒక్క కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు వైఎస్ఆర్ ఆశయ సాధన కోసం కృషి చేద్దామని జయంతి వేడుకల్లో అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు ఆడే వసంతరావు, నియోజకవర్గం యూత్ అధ్యక్షులు బద్దం పోతారెడ్డి, హీరో సింగ్, నాయుడు రవి, ఆత్మ డైరెక్టర్లు సింగారపు స్వామి, కుంట శంకర్, కార్యకర్తలు తీగల విలాస్, ఉమేష్, మునీర్, మౌలానా,గజ్జల అశోక్ర, హెలు ముక్తార్,. ప్రశాంత్, మహేష్, రోహిత్ ,దయాకర్ ,కపిల్, కర్తార్ సింగ్ , కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# శ్రీరాంపూర్ ఊపిరి తల గనిని సందర్శించిన డైరెక్టర్ పా గౌతమ్ పోట్రు

**శ్రీరాంపూర్, జూలై 08, సూర్య మేజర్ న్యూస్:** డైరెక్టర్ పా గౌతమ్ పోట్రు, ఐఏఎస్ శ్రీరాంపూర్ ఏరియా జనరల్ మేనేజర్ ఎం. శ్రీనివాస్ మంగళవారం ఆర్కే న్యూ టెక్ శ్రీరాంపూర్ ఉపరితల గనిని సందర్శించడం జరిగింది. ఆర్కే న్యూటెక్ గనిలో వన మహోత్సవంలో భాగంగా మొక్కలను నాటడం జరిగింది. ఈ సందర్భంగా డైరెక్టర్ పా గౌతమ్ పోట్రు, ఐఏఎస్ ఆర్కే న్యూటెక్ గనిలో దిగి పని స్థలాలను ప్రత్యక్షంగా పరిశీలించడం జరిగింది. అదేవిధంగా భూగర్భ గనిలో బొగ్గు ఉత్పత్తి చేస్తున్న విధానాన్ని ప్రత్యక్షంగా పరిశీలించి, రక్షణ సంబంధిత అంశాలను సంబంధిత అధికారులను ఉద్యోగులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా నిర్దేశిత లక్ష్యాల సాధనకు తగిన ప్రణాళికలతో ముందుకు వెళ్లాలని దానికి కావాల్సిన ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు. శ్రీరాంపూర్ ఉపరితల గనిలో పని స్థలాలను పరిశీలించి వర్షాకాలంలో పరిస్థితులకు అనుగుణముగా బొగ్గు ఉత్పత్తికి కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓ టు జిఎం ఎన్. సత్యనారాయణ, గుర్తింపు సంఘం బ్రాంచ్ సెక్రటరీ బాజీ సైదా, అధికారుల సంఘం శ్రీరాంపూర్ ఏరియా అధ్యక్షులు కె. వెంకటేశ్వర రెడ్డి, ఆర్కే 7, ఆర్కే న్యూటెక్ గ్రూప్ ఏజెంట్ కుర్మ రాజేందర్, శ్రీరాంపూర్ ఉపరితల గని ప్రాజెక్ట్ ఆఫీసర్ చిప్ప వెంకటేశ్వర్లు, శ్రీరాంపూర్ ఉపరితల గని మేనేజర్ ఐ. శ్రీనివాస్, ఆర్కే న్యూటెక్ గని మేనేజర్ శ్రీనివాస్, సెక్యూరిటీ అధికారి జక్కా రెడ్డి, శ్రీరాంపూర్ ఉపరితల గని రక్షణాధికారి శ్రీధర్, ఆర్కే న్యూటెక్ గని రక్షణాధికారి కొట్టే రమేష్, శ్రీరాంపూర్ ఉపరితల గని సర్వే అధికారులు సంపత్, ఆర్కే న్యూ టెక్ పిట్ కార్యదర్శి ఆకుల లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.






# జన హృదయ నేత వైఎస్ఆర్ జయంతి వేడుకలు

**మందమర్రి, జూలై 8, సూర్య మేజర్ న్యూస్** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి దివంగత వైఎస్ రాజశేఖర్ రెడ్డి 76 వ జయంతి సందర్భంగా మంగళవారం పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మరపురాని మహానేతను స్మరించుకుంటూ వైఎస్ఆర్ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సొత్కు సుదర్శన్, పైడిమల్ల నర్సింగ్ లు మాట్లాడుతూ గొప్ప ప్రజా నాయకుడు, జన హృదయ నేత దివంగత వైయస్ రాజశేఖర్ రెడ్డి ఉమ్మడి రాష్ట్ర వ్యాప్తంగా పాదయాత్ర చేపట్టి 2004 సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపుకు కీలకపాత్ర పోషించారని అన్నారు. సుదీర్ఘమైన దూరదృష్టితో వైయస్సార్ సంక్షేమ పథకాలు అమలు చేశారని, పేదరికం వల్ల విద్య మధ్యలో ఆగకూడదని ఫీజు రియంబర్స్మెంట్ తీసుకొచ్చారని, పేదవాడు కూడా ఉన్నత హాస్పటల్ కు వెళ్లి వైద్య సేవలు పొందాలనే ఉద్దేశంతో ఆరోగ్యశ్రీ ప్రవేశపెట్టారని, కాంగ్రెస్ పార్టీ అధిష్టానం అంగీకరించకపోయినా కూడా రైతులకు ఉచిత విద్యుత్ అందించారని గుర్తు చేశారు. నేడు ఎక్కడ రోడ్డు ప్రమాదం జరిగిన నిమిషాల వ్యవధిలో ఆంబులెన్స్ వస్తుందంటే అది వైఎస్ఆర్ కృషి అని అన్నారు. బడుగు బలహీన వర్గాల కోసం ఏది అవసరమో అది గుర్తించి వాగ్దానం చేసి అమలు చేసిన నాయకుడు వైఎస్సార్ అని, అందుకే వైయస్సార్ భౌతికంగా దూరమైనా ప్రజల గుండెల్లో సజీవంగా బతికే ఉన్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ పట్టణ అధ్యక్షులు నెరువట్ల శ్రీనివాస్, సేవాదళ్ పట్టణ అధ్యక్షులు, సొత్కు ఉదయ్ కుమార్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు కడలి శ్రీనివాస్, ఐఎన్టియూసి పట్టణ అధ్యక్షులు అడ్వకేట్ వడ్లకొండ రంజిత్ గౌడ్, యూత్ కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు మాయ తిరుపతి యాదవ్, సీనియర్ నాయకులు ఆలం శంకర్, గోగుల రాజయ్య, ఎర్ర రాజు, ముదారపు శేఖర్, రాకం సంతోష్, విజయ్, షరీఫ్, రాచర్ల రవి, బీరం శ్రీనివాస్, పోలు సంపత్, నాంపల్లి వేణు గోపాలచారి, రాం రాజేష్, పార్టీ శ్రేణులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## సమ్మెకు దూరంగా ఉండండి - జిఎం విజయభాస్కర్ రెడ్డి

**రెబ్బెన, జులై 08, సూర్య మేజర్ న్యూస్:** ప్రస్తుతం నెలకొన్న పోటీ ప్రపంచంలో ఒక రోజు పని గంటలు నష్టపోవటం వల్ల మన కంపెనీ వెనకంజ వేయాల్సిన వస్తుందని బెల్లంపల్లి ఏరియా జనరల్ మేనేజర్ ఎం విజయభాస్కర్ రెడ్డి అన్నారు. మంగళవారం ఖైరిగుర ఉపరితల గని వద్ద ఉద్యోగులతో మాట్లాడారు. పలు రకాల సంక్షేమ పథకాలను అందిస్తున్న మన కంపెనీని కాపాడుకోవటం మన అందరి బాధ్యత అన్నారు. కావున కార్మికులు ఒక రోజు టోకెన్ సమ్మె లో పాల్గొనకుండా విధులకి హాజరు అయి లక్ష్య సాధనలో భాగస్వాములు కావాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్ అధికారి మచ్చగిరి నరేందర్, ప్రాజెక్ట్ ఇంజినీర్ వీరన్న , మేనేజర్ శంకర్ తదితరులు పాల్గొన్నారు.



## నేడు లయన్స్ క్లబ్ ఉచిత కంటి పరీక్షలు

**నస్పూర్, జులై 8, సూర్య మేజర్ న్యూస్:** మంచిర్యాల లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో విలేజ్ నస్పూర్‌లో బుధవారం ఉదయం 8 గంటల నుండి 11:30 వరకు ఉచిత కంటి పరీక్షలు నిర్వహిస్తున్నారు. ఆపరేషన్లు అవసరమైన వారిని రేకుర్తి కంటి ఆసుపత్రికి పంపించబడడం జరుగుతుందని, లయన్స్ క్లబ్ యజమాన్యం అన్నారు. ఈ అవకాశమును నస్పూర్ గ్రామ, పరిసర, ప్రాంతాల ప్రజలు, సద్వినియోగం చేసుకోవాలని వారు అన్నారు.

## మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్‌ని కలిచిన

### - ఎమ్మెల్యే అనిల్ జాదవ్



**నేరడిగొండ జూలై 8 సూర్య మేజర్ న్యూస్** తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ ని హైదరాబాదు లోని నందినగర్‌లో గల నివాసంలో ఎమ్మెల్యే అనిల్ జాదవ్ మర్యాద పూర్వకం గా కలిసినట్లు తెలిపారు. కెసిఆర్ ఆరోగ్య క్షేమాలను అడిగితెలుసుకుని, వారు ఆయురారోగ్యాలతో క్షేమంగా ఉండాలని తెలంగాణ రాష్ట్ర ప్రజలకు కెసిఆర్ అండగా ఉండాలని కోరుకున్నారు.

## బైండోవర్ ను ఉల్లంఘించినందుకు 50,000 జరిమానా

**నేరడిగొండ జులై 8 సూర్య మేజర్ న్యూస్:** బోథ్ నియోజకవర్గంలోని సోనాల మండలంలోని గుట్ట పక్క తాండ గ్రామానికి చెందిన ముట్ట చందర్ సింగ్ అనే వ్యక్తి మహారాష్ట్ర చెందిన దేశోద్ధార కేసులో పలుమార్లు పట్టుబడి తహసిల్దార్ ముందర బైండోవర్ చేయించడం జరిగిందని ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ తెలిపారు. మళ్లీ జేసుదారు అమ్మతో పట్టుపడ్డాడని అలాగే బైండోవర్ ఉల్లంఘించినందుకు మట్ట చందర్ సింగ్ కు 50 వేల జరిమానా విధించి , 50వేల రూపాయలను చలాన్ కట్టించినట్లు ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ జుల్ఫికర్ స్పీకర్ తెలిపారు. ఎవరైనా దేశ్దారు గాని గుడుంబా గాని అమ్మిన కలిగి ఉన్న రవాణా చేసిన కఠిన చర్యలు తీసుకుంటమని, వీడి యాక్ట్ కేసులు నమోదు చేస్తామని ఎక్సైజ్ పోలీసులు తెలిపారు.



## పశువుల యజమానులకు పోలీసుల హెచ్చరిక

**జైపూర్ జూలై 8 సూర్య మేజర్ న్యూస్** పశువుల వలన సంభవించే రోడ్డు ప్రమాదాలను గుర్తించి,పశువుల యజమానులకు జైపూర్ కఠిన హెచ్చరికలు జారీ చేశారు.మంగళవారం ఆటో వాహనానికి మైకు బిగించి, మండల కేంద్రంలోని వీధుల్లో తిరుగుతూ రోడ్డుపై పశువులను వదిలితే అధికారికంగా చర్యలు తీసుకోబడునని జైపూర్ ఎస్సై జే శ్రీధర్ ప్రకటించారు. కావున ప్రజలు ఎవరి పశువులను వారు సంరక్షణ బాధ్యత చూసుకోవాలన్నారు. ఎవరైతే పశువులను నిర్లక్ష్యంగా రోడ్లపై వదిలిపెడతారో ఆ పశువులను గోశాలలకు తరలించి, సంబంధిత పశు యజమానులపై కేసులు నమోదు చేయబడునని తెలిపారు.ట్రాఫిక్ కు అంతరాయం కలిగిస్తూ, రోడ్లపై సంచరిస్తున్న పశువులను వాటి యజమాను జాగ్రత్త పరుచుకోవాలని తెలిపారు. రోడ్డు ప్రమాదాలకు కారణమయ్యే అవకాశం ఉన్నందున పశువులను రోడ్లపై తిరుగకుండా చూడాలని సూచించారు.



# ఇందిరా సౌర గిరిజల వికాసం కొరకు మండల స్థాయి కమిటీలను ఏర్పాటు చేయాలి

## - జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే



**ఆసిఫాబాద్ ప్రతినిధి,సూర్య మేజర్ న్యూస్ :** జిల్లాలో ఇందిరా సౌర గిరి జల వికాసం పథకం అమలు కొరకు మండల స్థాయి కమిటీలను ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సముదాయంలో గల వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ – ఉట్నూర్ ప్రాజెక్టు అధికారి ఖుష్బూ గుప్తా, జిల్లా ఆదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి, కాగజ్ నగర్ డివిజనల్ అటవీ శాఖ అధికారి సుశాంత్ బోబడే లతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లాలోని అన్ని మండలాల మండల పరిషత్ అభివృద్ధి అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం గిరిజనుల కొరకు ఆర్.ఓ.ఎఫ్.ఆర్. పోడు పట్టాలు కలిగిన అర్హత గల రైతులకు ఇందిరా సౌర గిరిజల వికాసం పథకాన్ని ప్రారంభించడం జరిగిందని, ఈ పథకం క్రింద మొదటి విడతలో అర్హులైన పోడు పట్టా భూములలో సాగునీరు అందించడం కొరకు బోర్లను, వ్యవసాయ బావులను మంజూరు చేసి సౌర విద్యుత్ అందించడం జరుగుతుందని తెలిపారు. రెండున్నర ఎకరాలు కలిగిన అర్హులైన రైతులకు బోరు సౌకర్యం, రెండున్నర ఎకరాల లోపు ఉన్న రైతులు ఉంటే ఇద్దరు రైతులకు కలిపి బోర్లు, బావిని నిర్మించడానికి చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. మొత్తం 5 విడతలుగా కార్యక్రమం ఉంటుందని, అటవీ శాఖ నుండి ఎలాంటి అడ్డంకులు ఉండవని, ఈ పథకం అమలు కొరకు మండల స్థాయిలో కమిటీలు ఏర్పాటు చేసి నివేదికలు అందించాలని తెలిపారు. ఈ పథకం ద్వారా లబ్ధి పొందిన రైతులు అధిక ఆదాయం వచ్చే పంటలు సాగు చేసేలా వ్యవసాయ శాఖ అధికారులు రైతులకు అవగాహన కల్పించాలని తెలిపారు. గ్రామపంచాయతీలలో పారిశుధ్య నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలని, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు వేగవంతం చేయాలని, వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా కేటాయించిన లక్ష్యాలను పూర్తిస్థాయిలో సాధించాలని తెలిపారు. అనంతరం మండలాలను చేపట్టిన సంక్షేమ అభివృద్ధి పనుల పురోగతిపై సమీక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి రమాదేవి, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి దత్తారావు, జిల్లా వ్యవసాయ అధికారి శ్రీనివాస్ రావు, జిల్లా ఉద్యానవన అధికారి నదీమ్, మిషన్ భగీరథ ఈ. ఈ. సిద్ధిక్, విద్యుత్ శాఖ ఎస్. ఈ. శేష రావు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మంచిర్యాల జిల్లాలో మళ్ళీ పెద్దపులి సంచారం

## - కాసిపేట మండలం లోని వెంకటాపూర్ లో లేగ దూడ పై దాడి.

**బెల్లంపల్లి, జులై 08, సూర్య మేజర్ న్యూస్:**

మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి అటవీ డివిజన్ పరిధిలోని కాసిపేట మండలం వెంకటాపూర్, మల్కేపల్లి, సోనాపూర్ అడవుల్లో మంగళవారం పెద్దపులి సంచారం కలకలం రేపింది.





అంతటితో ఆగకుండా పెద్దపులి వెంకటాపూర్ గ్రామానికి చెందిన ఒక వ్యక్తి కి చెందిన ఓ లేగ దూడ పై దాడి చేసి చంపేసింది. ఈ సంఘటన మంచిర్యాల జిల్లాలో ఒక్కసారిగా కల కలం రేపింది. విషయం తెలిసిన వెంటనే బెల్లంపల్లి అటవీ రేంజ్ పూర్ణచందర్ ఆద్వర్యంలో ఎనిమల్ ట్రాకర్స్, ఇతర అటవీ అధికారుల తో పులి లేగ దూడ పై దాడి చేసిన ప్రాంతాన్ని పరిశీలించారు. ఆ ప్రాంతంలో సీసీ కెమెరాలను ప్రత్యేకంగా ఏర్పాటు చేశారు. ఇటువైపుగా పశువుల కాపర్లు, ప్రజలు వెళ్ళవద్దని అటవీ అధికారులు ప్రజలకు సూచిస్తున్నారు.

## మద్యానికి బానిస స్మశానానికి చేరిక

**తలమడుగు జూలై 8 సూర్య మేజర్ న్యూస్:** మద్యం వల్ల మండలంలోని రెండు కుటుంబాలలో విషాదం చోటు చేసుకుంది గత కొన్ని సంవత్సరాలుగా మద్యానికి బానిసై మండలంలోని ఇద్దరు వ్యక్తులు ఆత్మహత్య చేసుకొని మరణించినట్లు పోలీసులు తెలపడం జరిగింది. తలమడుగు మండలంలోని సుంకిడి గ్రామానికి చెందిన కుంటాల ఆశన్న 53 వ మరియు పున్నగూడ గ్రామానికి చెందిన మెస్రం అనిల్ 30 వ లు గత కొన్ని సంవత్సరాలుగా మద్యానికి బానిసై వీరిద్దరూ ఆశన్న ఇంటి పెరట్లో, అనిల్ స్మశాన వాటిక లో మందు తాగి ఆత్మహత్య ప్రయత్నం చేయగా వారి కుటుంబ సభ్యులు వేణు వెంటనే విషయం తెలుసుకున్నాక రిమ్స్ ఆసుపత్రికి తీసుకువెళ్లగా డ్యూటీలో ఉన్న డాక్టర్ చూసి మరణించినట్లు నిర్ధారణ చేయడం జరిగింది. ఆశన్న కుమారుడు కుంటాల శ్రీకాంత్, అనిల్ అన్న హనుమంతరావు ప్రియ కాదు మేరకు కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

# ఈ.వి.ఎం.ల భద్రతకు పటిష్ట చర్యలు

## - జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వెంకటేష్ దోత్రే

**ఆసిఫాబాద్ ప్రతినిధి,జులై 8, సూర్య మేజర్ న్యూస్ :**

ఈ.వి.ఎం.ల భద్రతకు పటిష్ట చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. మంగళవారం



జిల్లా కేంద్రంలోని ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల గోదామును సాధారణ నెలవారి తనిఖీలలో భాగంగా పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని ఈ వి ఎం గోదామ వద్ద పటిష్టమైన భద్రత చర్యలు తీసుకోవడం జరుగుతుందని, సి. సి. కెమెరాల పర్యవేక్షణలో నిరంతరంగా పర్యవేక్షించడం జరుగుతుందని తెలిపారు. 24 గంటలు సి. సి. కెమెరాలు పనిచేసే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. అనంతరం గోదాములోని అన్ని రిజిస్టర్లు, భద్రత ప్రమాణాలను సమీక్షించారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల ఉపతహసిల్దార్ శ్యామ్ లాల్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణ లో పాఠశాలలో మొక్కలు నాటిన మండల స్పెషల్ అధికారి ప్రణీత్..

**సిరికోండ సూర్య మేజర్ న్యూస్**

పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక పాఠశాలలో మొక్కలు నాటాలని మండల స్పెషల్ అధికారి ప్రణీత్ అన్నారు మంగళవారం మండల లోని రాయిగూడ ఆశ్రమం పాఠశాలలో మొక్కలు నాటారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి పాఠశాలలో మొక్కలు పెంచుకోవడం అందరి బాధ్యత ప్రతి మొక్క ను కాపాడాలని కోరారు ప్రతి ఒక్కరూ కనీసం ఒక మొక్క నాటాలి సంరక్షణ బాధ్యత తీసుకుంటే భవిష్యత్తులో తరాలకు మంచి ఫలితం ఉంటుంది అన్నారు ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ రవీందర్, ఉపాధి హామీ ఏపీఓ భీం రావ్, పంచాయతీ కార్యదర్శి నిత్య, మాజీ సర్పంచ్ లక్ష్మీబాయి కృష్ణ, ఏఎన్ఎం జరుబాయి టి ఏ సరూప ఉపాధ్యాయులు భాస్కర్, విజయ్ ప్రకాష్, కేశవ్, గజానాద్ నాయక్ ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.



## ఘనంగా మాజీ సీఎం వైయస్సార్ జయంతి వేడుకలు

**జన్నారం, జూలై 08, సూర్య మేజర్ న్యూస్ :** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలను మంగళవారం జన్నారంలో కాంగ్రెస్ నాయకులు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ వైస్ చైర్మన్ దుర్గం లక్ష్మీనారాయణ, సయ్యద్ ఫసియుల్లా, మండల కాంగ్రెస్ అధ్యక్షులు ముజఫర్ అలీ ఖాన్, కార్యదర్శి మేకల మాణిక్యం నాయకులు గుర్రం మోహన్ రెడ్డి, అజ్మీర నందు నాయక్, సయ్యద్ ఇసాక్, మచ్చ శంకరయ్య, మామిడిపల్లి ఇందయ్య, దాముఖ కరుణాకర్, జిలకర గంగన్న, గంగన్న యాదవ్ తదితరులు పాల్గొన్నారు.


## విపత్తుల నుండి ప్రజారక్షణకు చర్యలు

### - జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే

**ఆసిఫాబాద్ ప్రతినిధి,జులై 8, సూర్య మేజర్ న్యూస్ :**

ప్రకృతి వైపరీత్యాలనుండి ప్రజల రక్షణకు అన్ని చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సముదాయంలో గల కలెక్టర్ సమావేశ మందిరంలో రాష్ట్ర విభక్తుల నిర్వహణ శాఖ ద్వారా 5 లక్షల రూపాయల వ్యయంతో సమకూర్చిన 4 సీట్లతో కూడిన బోటు, 50 లైఫ్ జాకెట్లు, 20 రబ్బర్ ట్యూబులు, 1 కోత యంత్రం లను జిల్లా ఎస్.పి. సుభాష్ కాంతిలాల్, సమగ్ర గిరిజనాభివృద్ధి సంస్థ – ఉట్నూర్ ప్రాజెక్టు అధికారి ఖుష్బూ గుప్తా, శాసనమండలి సభ్యులు దండే విఠల్, జిల్లా అదనపు కలెక్టర్లు దీపక్ తివారి, ఎం. డేవిడ్ లతో కలిసి పరిశీలించి పోలీస్, అగ్నిమాపక శాఖలకు అందించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భారీ వర్షాలు సంబంధించినప్పుడు ఏర్పడే వరదలు, విపత్తుల సమయంలో ప్రజలను రక్షించేందుకు, ఆస్తులు నష్టపోకుండా సత్వరమే రెస్క్యూ సేవలు అందించేందుకు ఈ పరికరాలు ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు. పోలీస్, అగ్నిమాపక శాఖలలో 15 మందితో కూడిన శిక్షణ పొందిన సిబ్బంది ఉన్నారని, ఇదివరకు విభక్తి సంభవించినప్పుడు మంచిర్యాల నుండి వచ్చేవారని, ఇప్పుడు జిల్లాలో విపత్తు సంభవించినప్పుడు సత్వరమే చేరుకునేలా అన్ని ఏర్పాట్లు చేశామని తెలిపారు.

జిల్లా ఎస్. పి. మాట్లాడుతూ జిల్లాలో ఆసిఫాబాద్, కాగజ్ నగర్ డివిజన్ల వారీగా బృందాలను ఏర్పాటు చేయడం జరిగిందని, వరదలు సంభవించినప్పుడు ప్రజలను రక్షించేందుకు పూర్తి స్థాయి ఏర్పాట్లు చేయడం జరిగిందని తెలిపారు. రెవెన్యూ, పోలీస్, అగ్నిమాపక శాఖలు సమన్వయంతో పనిచేసేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## జూలై 9న జరగనున్న సార్వత్రిక సమ్మెను విజయవంతం చేద్దాం

### - ఐఎన్టీయుసి బెల్లంపల్లి అధ్యక్షులు మాధరి శ్రీధర్.

**బెల్లంపల్లి, జూలై 08, సూర్య మేజర్ న్యూస్:**

ఎంతో మంది ఎన్నో పోరాటాలు చేసి సాధించుకున్నా కార్మిక చట్టాలను కాలరాసేవిధంగా కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం నూతనంగా తీసుకువస్తున్న కార్మిక వ్యతిరేక చట్టలకు నిరసనగా ఈనెల తొమ్మిదో తారీఖున జాతీయ కార్మిక సంఘాలు , ప్రాంతీయ కార్మిక సంఘాలు ఇచ్చిన పిలుపు మేరకు చేపట్టిన సమ్మెను సంగటిత అసంగటిత కార్మికులు అందరు పాల్గొని విజయవంతం చేయాలని ఐఎన్టియుసి బెల్లంపల్లి పట్టణ అధ్యక్షులు మాధరి శ్రీధర్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐఎన్టియుసి జాతీయ అధ్యక్షులు డాక్టర్ జి.సంజీవరెడ్డి , ఐఎన్టీయూసీ జాతీయ కార్యదర్శి, తెలంగాణ రాష్ట్ర కనీస వేతనాల సలహా మండలి చైర్మన్ బి.జనక్ ప్రసాద్ మంచిరియాల్ జిల్లా అధ్యక్షులు రాంశెట్టి నరేందర్ సూచన మేరకు వారి



ఆదేశానుసారం సమ్మెను విజయవంతం చేయడానికి ఐఎన్టియుసి ముందుండి పోరాడుతున్నదని, కేంద్ర ప్రభుత్వం మోడీ నాయకత్వంలో ఆకాశంలో నడిచే విమానాలను సముద్రాల పై నడిచే నౌకలను భూమిపై నడిచే రైళ్లను భూగర్భ గనులను ఎల్ఐసి ని చివరికి అంతరిక్షాన్ని సైతం ప్రైవేటికరణ చేసి ఆదానీ అంబానీలకు ఈ దేశ సంపదను శ్రామికశక్తిని దోచిపెట్టడానికి కుట్ర చేస్తున్నదని అందులో భాగంగానే 29 కార్మిక చట్టాలను నాలుగు కోడలుగా మార్చి కార్మికులకు ఉద్యోగ భద్రత లేకుండా చేయడం కనీస వేతన చట్టాన్ని నీరుగార్చడం పనిగంటలను పెంచడం పిఎఫ్ ను కుజించడం పని ప్రదేశాల్లో రక్షణ లేకుండా చేయడం తదితర అంశాలను జోడించి తయారుచేసిన ఈ చట్టాల వలన కార్మిక సంఘాలు నిర్వీర్యమవ్వడమే కాకుండా సమ్మె చేసే హక్కును కూడా కార్మికులు కోల్పోతారని దానివలన కార్మికుల జీవితాలు దుర్భల్యమవుతాయని, అందుకే ఈ నెల 9న జరిగే సమ్మెను ఐక్యమత్యంతో అందరం పాల్గొని కార్మిక శక్తిని చూపాలని కోరారు.

# వసతి గృహ విద్యార్థులకు మెరుగైన విద్యనందించండి

**- ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి కుష్బుబు గుప్తా**

**ఆసిఫాబాద్ ప్రతినిధి,సూర్య మేజర్ న్యూస్ :**

ఆశ్రమ పాఠశాలల విద్యార్థులకు మెరుగైన విద్యనందించాలని ఐటిడిఎ పిఓ కుష్బుబు గుప్తా ఉపాధ్యాయులను



ఆదేశించారు.మంగళవారం ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని బాలురు గిరిజన ఆశ్రమ పాఠశాలను పిఓ ఆకస్మికంగా సందర్శించారు. విద్యార్థులకు అందిస్తున్న విద్య, వైద్యం, భోజనంపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పిఓ మాట్లాడుతూ, విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు ప్రతిరోజూ మెనూ ప్రకారం పోషక విలువలు గల ఆహారాన్ని అందించాలన్నారు సూచించారు. సబ్జెక్టుల వారీగా విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో విద్యాబోధన చేయాలనీ అన్నారు. వర్షాల నేపథ్యంలో దోమల వలన వ్యాపించే డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధులు ప్రబలకుండా, వసతి గృహ పరిసరాలలో వర్షపు నీరు నిలువకుండా నిత్యం పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. ప్రతిరోజు వంటగది, స్టోర్ రూమ్, తాగునీరు, మరుగుదొడ్లు శుభ్రంగా ఉండేలా తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అనంతరం తరగతి గదిలో విద్యార్థులకు పాఠాలు భోదించారు. సబ్జెక్టుల వారీగా ప్రశ్నలు అడిగి తెలుసుకున్నారు. ప్రతి విద్యార్థికి చదవడం, రాయడం తప్పనిసరిగా రావాలని ఉపాధ్యాయులకు సూచించారు. ఈ కార్యక్రమాలలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

**ప్రజా సమస్యల పరిష్కారమే**

# ధ్యేయంగా పనిచేస్తా

**- ఎమ్మెల్యే బొజ్జు పటేల్**

**జన్నారం, జూలై 08, సూర్య మేజర్ న్యూస్ :**

సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేస్తానని ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ అన్నారు. మంగళవారం ఉదయం ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ మార్నింగ్ వాక్ నిర్వహించారు. రామాలయం మందిరం నుంచి అక్క పెల్లి గూడా మీదుగా జన్నారం, పొనకల్, పాత పొనకల్, గాంధీనగర్, సేవాదాస్ నగర్ ప్రాంతాలను



పర్యటించారు. వర్షాన్ని సైతం లెక్కచేయకుండా మార్నింగ్ వాక్ నిర్వహించారు. దారి పొడవునా కలిసిన ప్రజలతో ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ మాట్లాడారు. గ్రామాల్లో పెరిగిపోయిన సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా బొజ్జు పటేల్ మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధి లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. గ్రామాలను అన్ని విధాలుగా తీర్చిదిద్దేందుకు గ్రామాల్లో సిసి రోడ్లు, మురికి కాలువలు, త్రాగునీరు అందించేందుకు బోర్లు వేయడం జరిగిందన్నారు. ఇండ్లు లేని నిరుపేదలకు ఇండ్లు మంజూరు చేశామని, ఇండ్లు రాని పేదలకు రెండవ విడుత ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తామని, పేదల సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఈ మార్నింగ్ వాక్ లో మండల కాంగ్రెస్ అధ్యక్షులు ముజఫర్ అలీ ఖాన్, జిల్లా మండల నాయకులు సయ్యద్ ఇసాక్, గుర్రం మోహన్ రెడ్డి, మామిడిపల్లి ఇందయ్య, కంప సుధీర్ కుమార్, దుమల్ల రమేష్, మార్కెట్ కమిటీ చైర్మన్ వైస్ చైర్మన్ దుర్గం లక్ష్మీనారాయణ, సయ్యద్ ఫసియుల్లా, మహమ్మద్ రియాజుద్దీన్, నందు నాయక్, పొనకల్ గ్రామ కార్యదర్శి రేగొండి రాహుల్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేట్ పాఠశాలలకు ఆర్ టీ ఐ చట్టం వర్తించదు

**- ఉద్యోగాలు చేస్తూ,పెళ్ళి అయి,పిల్లలు ఉన్న వారు కూడా విద్యార్థి నాయకులేనా- ట్రెస్మా జిల్లా అధ్యక్షుడు దామెర్ల సిద్దయ్య.**

**మంచిర్యాల టౌన్,సూర్య మేజర్ న్యూస్:**

విద్యార్థి సంఘాల పేరుతో కొంతమంది పలు పాఠశాలలను బెదిరింపులకు గురిచేసి,డబ్బులు ఇవ్వాలని పాఠశాల యాజమాన్యాలను బ్లాక్మెయిల్ చేస్తున్నారని, మంగళవారం ట్రస్మా జిల్లా కమిటీ సభ్యులు





కలెక్టర్ కుమార్ దీపక్ కు ఫిర్యాదు చేశారు.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు దామెర్ల సిద్దయ్య మాట్లాడుతూ ప్రైవేట్ పాఠశాలలకు ఆర్ టీ ఐ చట్టం వర్తించదు అన్నారు.ఉద్యోగాలు చేస్తూ,పెళ్ళి అయి,పిల్లలు ఉన్న వారు కూడా విద్యార్థి నాయకులేనా ప్రశ్నించారు.రాష్ట్రంలో ఎక్కడాలేని విధంగా మంచిర్యాల లో విద్యార్థి సంఘాలు,కుల సంఘాలు ఉన్నాయని అన్నారు.విద్యార్థి సంఘాలు,కులసంఘాలు పాఠశాలలో బుక్స్,యూనిఫామ్స్ అమ్ముతున్నారని, మా ప్రైవేట్ పాఠశాలలపై అధికారులకు ఫిర్యాదు చేయడమే కాకుండా,స్వయంగా వారే తనిఖీ చేస్తామని వస్తున్నారని అన్నారు.పాఠశాల సమయంలో,పాఠశాల ఆవరణలోకి వచ్చి పాఠశాలను సజావుగా నడుపకుండా ఇబ్బందులకు గురిచేస్తున్నారని అన్నారు.మేము రాష్ట్ర ప్రభుత్వం ద్వారా విద్యాశాఖ ఇచ్చిన గుర్తింపు ప్రకారమే పాఠశాలను నడుపుతున్నామనీ అన్నారు.కానీ చాలామంది ఎలాంటి గుర్తింపు లేకుండా ఏ యూనివర్సిటీలో చదవకుండా కొంత మంది, ఉద్యోగాలు చేస్తూ,పెళ్ళి అయి వారి పిల్లలు ఏదో ఒక పాఠశాలలో లేదా కాలేజీలో చదివిస్తున్న వారు కొంతమంది విద్యార్థి సంఘ నాయకుడినని చెప్పుకొని ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలను బెదిరిస్తూ, బ్లాక్మెయిల్ చేస్తున్నారనీ అన్నారు.విద్యార్థి సంఘానికి నాయకుడిగా ఉండాలంటే వారు ఏదైనా యూనివర్సిటీలో విద్యను అభ్యసిస్తూ ఉండాలనీ అన్నారు.కానీ తెలంగాణ రాష్ట్రంలో ఏ జిల్లాలో లేని విధంగా మన మంచిర్యాల జిల్లాలో ఇలాంటి వారు విద్యార్థి సంఘ నాయకులుగా చెలామణి అవుతూ ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలను భయభ్రాంతులకు గురి చేస్తున్నారనీ జిల్లా కలెక్టర్కి ఫిర్యాదు చేశారు.ఇలాంటి నకిలీ విద్యార్థి సంఘాలు వారు అడిగిన డబ్బులు ఇవ్వకపోతే ఆ పాఠశాలపై లేనిపోని అబద్ధపు ప్రచారం చేసి పాఠశాల ఆస్తులను ధ్వంసం చెస్తున్నారనీ అన్నారు.తెలంగాణా రాష్ట్రంలో ప్రైవేట్ హాస్పిటలలో వారి ఆస్తులను రక్షణకోసం,ఎవరైనా ధ్వంసం చేస్తే వారిపై చట్ట పరంగా చర్యలు తీసుకునే విధంగా ఏదైతే యాక్ట్ ఉన్నదో,దానిని మా ప్రైవేట్ పాఠశాలలకు కూడా వర్తించే విధంగా చూడాలని కోరారు.ఏ విద్యార్థి సంఘ నాయకుడికి కూడా పాఠశాల నడిచే సమయంలో ప్రవేశం లేదని,వారు పాఠశాల సమయంలో పాఠశాలకు వచ్చి ప్రైవేట్ పాఠశాల యాజమాన్యాలను బెదిరింపులకు గురిచేసిన,డబ్బుల కోసం బ్లాక్ మెయిల్ చేసినట్లు ఆధారాలు చూపిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు అన్నారు.జిల్లా విద్యాశాఖ అధికారులు సంఘంలోని కొన్ని పాఠశాలలకు ఆర్ టీ ఐ యాక్ట్ కింద నోటీసులు ఇస్తున్నారని, కానీ ప్రైవేట్ పాఠశాలలకు ఆర్ టీ ఐ చట్టం వర్తించదని గతంలో పలుమార్లు జిల్లా విద్యాశాఖ అధికారికి వివరణ ఇచ్చినా కూడా మళ్ళీమళ్ళీ నోటీసులు ఇస్తున్నారని జిల్లా కోశాధికారి ఉదారి చంద్రమోహన్ గౌడ్ అన్నారు.నకిలీ విద్యార్థి సంఘం నాయకులు పై రామగుండం పోలీస్ కమిషనర్ కి ఫిర్యాదు చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో ట్రస్మా జిల్లా అధ్యక్షులు దామెర్ల సిద్దయ్య,జిల్లా ప్రధాన కార్యదర్శి ఏనుగు శ్రీకాంత్ రెడ్డి,జిల్లా కోశాధికారి ఉదారి చంద్రమోహన్ గౌడ్,రాష్ట్ర నాయకులు రాపోలు విష్ణువర్ధన్ రావు,కస్తూరి పద్మ చరణ్, సురభి శరత్ కుమార్,అఖిలేందర్ సింగ్,గోపతి సత్తయ్య, మంచిర్యాల పట్టణ అధ్యక్షులు కొమ్ము దుర్గాప్రసాద్,పట్టణ కోశాధికారి మోహన్ వర్మ,మందమరి పట్టణ అధ్యక్షులు పెద్దపల్లి ఉప్పలయ్య,దండేపల్లి మండల అధ్యక్షుడు బొలిశెట్టి లక్ష్మీనారాయణ,బెల్లంపల్లి మండల అధ్యక్షులు రాజలింగు,పోలు శ్రీనివాస్, కరుణాకర్ రెడ్డి సిహెచ్ విక్రమ్ రావు,వసీం, పెంచాల శ్రీధర్,కృష్ణమూర్తి,శేషు,తదితరులు సుమారు జిల్లావ్యాప్తంగా 60 మంది కరెస్పాండంట్లు పాల్గొన్నారు.

## బూత్ స్థాయి అధికారులకు శిక్షణ

**వాంకిడి జూలై 8,సూర్య మేజర్ న్యూస్**

మండల కేంద్రంలోని రైతువేధికలో ఆర్టివో లోకేశ్వరరావు ఆధ్వర్యంలో



బూత్ స్థాయి అధికారలకు మంగళవారం శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బిఎల్వోలకు ఫారం 6.7.8.6(బి) ల పై అవగాహన కల్పించారు. కొత్తగా ఓటరుగా నమోదు చేసుకోవడానికి ఫారం 6. ఫారం 8తో పేరు, చిరునామ సవరణ చేసుకునేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఓటు హక్కుపై విస్తృతంగా అవగాహ కల్పించాలని సూచించారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతీ ఒక్కరు ఓటు హక్కును పొందేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. కార్యక్రమంలో తమశీల్దార్ కవిత, డిప్యూటీ తహశీల్దార్ రాంలాల్. బిఎల్వో సూపర్వైజర్లు. మాస్టర్ ట్రైనర్లు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇల్ల మంజూరు పత్రాలు పంపిణీ

**వాంకిడి జూలై 8,సూర్య మేజర్ న్యూస్**

మండలంలోని పాఠగూడ గ్రామ పంచాయతీ పరిధిలో గల ఎనోలి గ్రామంలో ఇందిరమ్మ ఇల్ల లబ్దిదారులకు మంగళవారం మంజూరు పత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గుర్నులె నారాయణ మాట్లాడుతూ గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వం డబుల్ బెడ్రూమ్ల పేరుతో రాష్ట్ర ప్రజలను మోసం చేసిందని అన్నారు. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం పేదల సొంతింటి కళను నెరవేర్చిందని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు అనిల్, సెల్వట్కార్ పెంటు, బాబురావు, తదితరులు పాల్గొన్నారు.



## పాఠశాలకు 60 ప్లేట్లు పంపిణీ

**బేల,జులై 8, సూర్య మేజర్ న్యూస్ :**

బేల మండలములోని పొనాల ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్టులకు బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కళ్లెం ప్రమోద్ రెడ్డి 60 ప్లేట్లు పంపిణీ చేశారు. మాజీ మంత్రి జోగు రామన్న జన్మదినం సందర్భంగా ఇటీవల పాఠశాలలో జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఉపాధ్యాయుల కోరిక మేరకు మంగళవారం పొనాల ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థులకు 60 ప్లేట్లు పంపిణీ చేసి ఉదారతను చాటుకున్నారు.ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఫోర్ లైన్ రోడ్డు, భారీ వాహనాల రాకపోకలపై ఎంపీ కి వినతిపత్రం అందజేత

**జన్నారం, జూలై 08, సూర్య మేజర్ న్యూస్ :**

జన్నారం మండలంలో భారీ వాహనాల రాకపోకలు అలాగే ఫోర్ లైన్ హైవే కోసం మంగళవారం ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో ఎంపీ గెడం నగేష్ ను కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సమస్యను కూలంకుశంగా తెలుసుకొని త్వరలో జరగబోయే పార్లమెంటు సమావేశంలో లేవనెత్తుతానని హామీ ఇవ్వడం జరిగిందని జన్నారం వాసులు తెలిపారు. సమస్యల పరిష్కారం కోసం ఎప్పటికీ ప్రజల వెంటే ఉంటానని ఎంపీ హామీ ఇవ్వడం జరిగిందని తెలిపారు. వినతి పత్రం అందజేసిన వారిలో సామాజిక ఉద్యమకారుడు శ్రీరాముల భూమా చారి, అటవీ సంరక్షణ ఉద్యమకారుడు ముత్తే శ్రీనివాస్, ఉద్యమకారులు షేక్ అక్బర్, బిజెపి ఎస్టీ మోర్చా జిల్లా అధ్యక్షులు అజ్మీర బద్రి నాయక్, ఏబీవీపీ విద్యార్థి నాయకులు పందిరి మనీష్ లు ఉన్నారు.



## డబుల్ బెడ్రూం ఇండ్ల కేటాయింపులో ఎలాంటి అవకతవకలు లేకుండా పారదర్శకంగా జరుగుతుంది

### - మందమర్రి తహసిల్దార్ సతీష్ కుమార్

**రామకృష్ణాపూర్, సూర్య మేజర్ న్యూస్**

డబుల్ బెడ్రూం ఇండ్ల లబ్ధిదారులకు రేపు రామకృష్ణాపూర్ లోని ఆర్కెసివోఏ క్లబ్ లో లాటరీ ద్వారా ఇండ్ల కేటాయింపు జరుగుతుందని మందమర్రి తహసిల్దార్ సతీష్ కుమార్ తెలిపారు. లాటరీ నిర్వహించే




క్లబ్ ను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 286 ఇండ్లకు గాను 230 ఇండ్లకు ఆర్డీవో సమక్షంలో లాటరీ తీయబడునని, లబ్ధిదారులు మున్సిపల్ కార్యాలయం నుండి పంపిణీ చేసిన అర్హత గల స్లిప్ తో పాటు ప్రభుత్వం నుండి గుర్తింపు పొందిన ధృవీకరణ పత్రం తమ వెంట తీసుకురావాలని కోరారు. ఇండ్ల కేటాయింపులో అలాంటి అవకతవకలు లేకుండా పారదర్శకంగా జరుగుతుందని, హాల్ లోకి లబ్ధిదారులకు మాత్రమే ప్రవేశం ఉంటుందని పేర్కొన్నారు. ఒకవేళ లబ్ధిదారులు అందుబాటులో లేని పక్షంలో రేషన్ కార్డులో ఉన్న సభ్యుల్లో ఒకరికి ప్రవేశానికి అవకాశం కల్పించినట్లు తెలిపారు. లాటరీ నిర్వహించే సమయంలో పట్టణ పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేయనున్నట్లు తెలియజేశారు. ఆయన వెంట మున్సిపల్ కమీషనర్ రాజు, పట్టణ ఎస్సై రాజశేఖర్ పాల్గొన్నారు.

## రైతులు సేంద్రియ ఎరువుల వినియోగంపై దృష్టి సారించాలి

### - వ్యవసాయ శాఖ అధికారి రామకృష్ణ

**కాగజ్నగర్ టౌన్, జులై 8, సూర్య మేజర్ న్యూస్**


రైతులు అధిక పరిమాణంలో రసాయన ఎరువులు వాడటం తగ్గించి, సేంద్రియ ఎరువులను విస్తృతంగా వినియోగించాలని



కాగజ్‌నగర్ వ్యవసాయ శాఖ అధికారి గౌర్లపల్లి రామకృష్ణ సూచించారు. మంగళవారం కాగజ్‌నగర్ మండలంలోని వంజిరి రైతు వేదికలో ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో ఆయన రైతులను ఉద్దేశించి మాట్లాడారు. ఈ సందర్భంగా ప్రస్తుత వాతావరణ పరిస్థితుల నేపథ్యంలో పంటల సాగులో జాగ్రత్తలు తీసుకోవాలని హితవు పలికారు. రైతులు ప్రతి సంవత్సరం ఒకే రకమైన పంటలే కాకుండా పంట మార్పిడి పద్ధతిని అవలంబించాల్సిన అవసరం ఉందని తెలిపారు. ముఖ్యంగా వరి సాగులో వెదజల్లే పద్ధతులపై దృష్టి పెట్టాలని సూచించారు. జూలై 15వ తేదీ వరకు పత్తి సాగు చేయవచ్చని తెలిపారు. అధిక పరిమాణంలో యూరియా వాడటం వల్ల భూసారం తగ్గి, నీటి కాలుష్యం పెరుగుతుందని రైతులు జాగ్రత్త వహించాలని కోరారు. వినియోగంపై రైతులు ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. ప్రతి రైతు దగ్గరుండి స్థానిక వ్యవసాయ విస్తరణాధికారి ల ద్వారా రైతు గుర్తింపు కొరకు రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్, సృజనతో పాటు వివిధ గ్రామాల రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఇది పత్రికలకు తగిన విధంగా సాంకలనం చేసిన సంస్కృత రూపం. మరో విధంగా సులభంగా చదివే శైలిలో కావాలంటే చెబండి.

## నూతన ఎస్సై ని సన్మానించిన కాంగ్రెస్ యూత్ నాయకులు

**నేరడిగొండ సూర్య మేజర్ న్యూస్**



మండల నూతన ఎస్సైగా పదవి బాధ్యతలు చేపట్టిన ఇన్స్పెక్టర్ ఇమ్రాన్‌ను బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ యూత్ నాయకులు బద్దం పోతారెడ్డి కాంగ్రెస్ కార్యకర్తలు నాయకులు కలిసి ఇన్స్పెక్టర్‌ని శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో యువ నాయకుడు సద్దాం, హీరో సింగ్, ఆత్మ కమిటీ డైరెక్టర్ సింగారపు స్వామి, గజ్జల అశోక్, కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు ఎస్సై ని సన్మానించిన వారిలో ఉన్నారు.

## ఘనంగా వైఎస్ రాజశేఖర్ రెడ్డి 76 వ జయంతి వేడుకలు



**రామకృష్ణాపూర్, సూర్య మేజర్ న్యూస్**

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ వైఎస్ రాజశేఖర్ రెడ్డి 76 వ జయంతిని పురస్కరించుకొని రామకృష్ణాపూర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పట్టణ అధ్యక్షుడు పల్లె రాజు ఆధ్వర్యంలో వైఎస్ఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి కట్ చేసి ఘనంగా స్మరించుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ 2004 సంవత్సరంలో కాంగ్రెస్ ను అధికారంలో నిలిపి ఆంధ్రప్రదేశ్ ను అభివృద్ధికి సంక్షేమనికి నిదర్శనమైన పథకాలగు రైతులకు ఉచిత కరెంటు, ఆపధకాలంలో వున్నవారికి 108 వాహనం సర్వీస్, పేదల ఆరోగ్యానికి ఆరోగ్యశ్రీ, ఇండ్లు లేని నిరుపేదలుకు ఇందిరమ్మ ఇల్లు, ప్రభుత్వం పథకాలు ప్రజలకు చేరవేసి వారధి మీసేవ, భూములపైన సమగ్ర సర్వే చేయించి తీసుకొచ్చిన ఆంధ్రప్రదేశ్ రెవెన్యూ ఆర్ఓఆర్ చట్టం ఇలాంటి ఎన్నో పథకాలను భావితరాల భవిష్యత్తుకు బాటలు వేసి,అమలు చేసిన గొప్ప నేత అని కొనియాడారు. వైయస్ రాజశేఖర్ రెడ్డి నీటిపారుదలపై ప్రత్యేక శ్రద్ధ కనబరిచి తెలంగాణలో ప్రాణహిత చేవెళ్ల లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్ కు శంకుస్థాపన చేశారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వము దాన్ని పక్కన పెట్టకపోతే ఈ రోజు ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా పూర్తిగా సస్యశ్యామలమై ఉండేదని వైఎస్ఆర్ దర్శనికతను కొనియాడారు. మంచిర్యాల నడిబొడ్డున ఉన్న ఎల్లంపల్లి ప్రాజెక్టు వైఎస్ఆర్ హయాంలోనే నిర్మించిందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బత్తుల వేణు, బుడిగ శ్రీనివాస్, గోపతి బానేష్, గోపు రాజం, రామ కృష్ణ, బొద్దుల ప్రేమ్ సాగర్, పసరకొండ కృష్ణ, గోళ్ళ మల్లేష్, రామ్ సాయి, రవీందర్, గూడ సత్తయ్య, లచ్చులు, మహిళ నాయకురాళ్లు పందుల సునీత, కమల, జాలిగపు రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేట్ పాఠశాలలకు ఆర్ టీ ఐ చట్టం వర్తించదు



### ఉద్యోగాలు చేస్తూ,పెళ్ళి అయి, పిల్లలు ఉన్న వారు కూడా విద్యార్థి నాయకులేనా

### - ట్రస్మా జిల్లా అధ్యక్షుడు దామెర్ల సిద్దయ్య

**మంచిర్యాల టౌన్, మేజర్ న్యూస్:**

విద్యార్థి సంఘాల పేరుతో కొంతమంది పలు పాఠశాలలను బెదిరింపులకు గురిచేసి,డబ్బులు ఇవ్వాలని పాఠశాల యాజమాన్యాలను బ్లాక్మెయిల్ చేస్తున్నారని, మంగళవారం ట్రస్మా జిల్లా కమిటీ సభ్యులు కలెక్టర్ కుమార్ దీపక్ కు ఫిర్యాదు చేశారు.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు దామెర్ల సిద్దయ్య మాట్లాడుతూ ప్రైవేట్ పాఠశాలలకు ఆర్ టీ ఐ చట్టం వర్తించదు అన్నారు.ఉద్యోగాలు చేస్తూ,పెళ్ళి అయి,పిల్లలు ఉన్న వారు కూడా విద్యార్థి నాయకులేనా ప్రశ్నించారు. రాష్ట్రంలో ఎక్కడాలేని విధంగా మంచిర్యాల లో విద్యార్థి సంఘాలు, కుల సంఘాలు ఉన్నాయని అన్నారు. విద్యార్థి సంఘాలు,కులసంఘాలు పాఠశాలలో బుక్స్, యూనిఫామ్స్ అమ్ముతున్నారని, మా ప్రైవేట్ పాఠశాలలపై అధికారులకు ఫిర్యాదు చేయడమే కాకుండా, స్వయంగా వారే తనిఖీ చేస్తామని వస్తున్నారని అన్నారు.పాఠశాల సమయంలో,పాఠశాల ఆవరణలోకి వచ్చి పాఠశాలను సజావుగా నడుపకుండా ఇబ్బందులకు గురిచేస్తున్నారని అన్నారు.మేము రాష్ట్ర ప్రభుత్వం ద్వారా విద్యాశాఖ ఇచ్చిన గుర్తింపు ప్రకారమే పాఠశాలను నడుపుతున్నామనీ అన్నారు.కానీ చాలామంది ఎలాంటి గుర్తింపు లేకుండా ఏ యూనివర్సిటీలో చదవకుండా కొంత మంది, ఉద్యోగాలు చేస్తూ,పెళ్ళి అయి వారి పిల్లలు ఏదో ఒక పాఠశాలలో లేదా కాలేజీలో చదివిస్తున్న వారు కొంతమంది విద్యార్థి సంఘ నాయకుడినని చెప్పుకొని ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలను బెదిరిస్తూ, బ్లాక్మెయిల్ చేస్తున్నారనీ అన్నారు.విద్యార్థి సంఘానికి నాయకుడిగా ఉండాలంటే వారు ఏదైనా యూనివర్సిటీలో విద్యను అభ్యసిస్తూ ఉండాలనీ అన్నారు.కానీ తెలంగాణ రాష్ట్రంలో ఏ జిల్లాలో లేని విధంగా మన మంచిర్యాల జిల్లాలో ఇలాంటి వారు విద్యార్థి సంఘ నాయకులుగా చెలామణి అవుతూ ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలను భయభ్రాంతులకు గురి చేస్తున్నారనీ జిల్లా కలెక్టర్ కి ఫిర్యాదు



చేశారు.ఇలాంటి నకిలీ విద్యార్థి సంఘాలు వారు అడిగిన డబ్బులు ఇవ్వకపోతే ఆ పాఠశాలపై లేనిపోని అబద్ధపు ప్రచారం చేసి పాఠశాల ఆస్తులను ధ్వంసం చెస్తున్నారనీ అన్నారు.తెలంగాణా రాష్ట్రంలో ప్రైవేట్ హాస్పిటలలో వారి ఆస్తులను రక్షణకోసం, ఎవరైనా ధ్వంసం చేస్తే వారిపై చట్ట పరంగా చర్యలు తీసుకునే విధంగా ఏదైతే యాక్ట్ ఉన్నదో దానిని మా ప్రైవేట్ పాఠశాలలకు కూడా వర్తించే విధంగా చూడాలని కోరారు.ఏ విద్యార్థి సంఘ నాయకుడికి కూడా పాఠశాల నడిచే సమయంలో ప్రవేశం లేదని,వారు పాఠశాల సమయంలో పాఠశాలకు వచ్చి ప్రైవేట్ పాఠశాల యాజమాన్యాలను బెదిరింపులకు గురిచేసిన,డబ్బుల కోసం బ్లాక్ మెయిల్ చేసినట్టు ఆధారాలు చూపిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు అన్నారు.జిల్లా విద్యాశాఖ అధికారులు సంఘంలోని కొన్ని పాఠశాలలకు ఆర్ టీ ఐ యాక్ట్ కింద నోటీసులు ఇస్తున్నారని, కానీ ప్రైవేట్ పాఠశాలలకు ఆర్ టీ ఐ చట్టం వర్తించదని గతంలో పలుమార్లు జిల్లా విద్యాశాఖ అధికారికి వివరణ ఇచ్చినా కూడా మళ్ళీమళ్ళీ నోటీసులు ఇస్తున్నారని జిల్లా కోశాధికారి ఉదారి చంద్రమోహన్ గౌడ్ అన్నారు.నకిలీ విద్యార్థి సంఘం నాయకులు పై రామగుండం పోలీస్ కమిషనర్ కి ఫిర్యాదు చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో ట్రస్మా జిల్లా అధ్యక్షులు దామెర్ల సిద్దయ్య,జిల్లా ప్రధాన కార్యదర్శి ఏనుగు శ్రీకాంత్ రెడ్డి,జిల్లా కోశాధికారి ఉదారి చంద్రమోహన్ గౌడ్,రాష్ట్ర నాయకులు రాపోలు విష్ణువర్ధన్ రావు,కస్తూరి పద్మ చరణ్, సురభి శరత్ కుమార్,అఖిలేందర్ సింగ్,గోపతి సత్తయ్య, మంచిర్యాల పట్టణ అధ్యక్షులు కొమ్ము దుర్గాప్రసాద్,పట్టణ కోశాధికారి మోహన్ వర్మ,మందమరి పట్టణ అధ్యక్షులు పెద్దపల్లి ఉప్పలయ్య,దండేపల్లి మండల అధ్యక్షుడు బొలిశెట్టి లక్ష్మీనారాయణ,బెల్లంపల్లి మండల అధ్యక్షులు రాజలింగు,పోలు శ్రీనివాస్, కరుణాకర్ రెడ్డి సిహెచ్ విక్రమ్ రావు,వసీం, పెంచాల శ్రీధర్,కృష్ణమూర్తి,శేషు,తదితరులు సుమారు జిల్లావ్యాప్తంగా 60 మంది కరెస్పాండంట్లు పాల్గొన్నారు.

## పేదింటి ఆడపడుచులకు వరం కల్యాణ లక్ష్మి

### - ఎంఎల్ఏ వెడ్మ బొజ్జు పటేల్

**దస్తురాబాద్, జులై 8 సూర్య మేజర్ న్యూస్**

పేదింటి ఆడపడుచులకు వరం కల్యాణ లక్ష్మి అని ఖానాపూర్ నియోజకవర్గం శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్ అన్నారు .మంగళవారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో వనమహొత్సంవం లో భాగంగా మొక్కలు నాటారు. 40 మంది లబ్ధిదారులకు మంజూరు అయిన కళ్యాణలక్ష్మి చెక్కులను లబ్దిదారులకు పంపిణి చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేదింటి ఆడపడుచులకు అందిస్తున్న పెళ్లి కనుక అని అన్నారు. మండలంలోని ప్రతి గ్రామానికి వస్తానని అక్కడ ఉన్న సమస్యలు తెలుసుకొని పరిష్కారం చేసేల అన్ని రకాల చర్యలు తీసుకుంటానని తెలిపారు. ప్రభుత్వం పేదల ప్రభుత్వమని, పేదలకు ప్రభుత్వం ఏర్పడిన 18 నెలల కాలంలో కట్టుకోవడానికి ఇందిరమ్మ ఇల్లును ఇచ్చిందని, గత పది సంవత్సరాల పాలనలో బి అర్ ఎస్ ప్రభుత్వం ఒక ఇల్లు కూడా ఇవ్వలేదని అన్నారు.



ప్రతి నిరుపేద కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు కచ్చితంగా ఇస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. అనంతరం మొదటిసారీ తహసిల్దార్ కార్యాలయం వచ్చిన ఎమ్మెల్యేకు రెవిన్యూ సిబ్బంది సన్మానం చేశారు. ఇందులో తహసీల్దార్ బత్తుల విశ్వంబర్,ఎంపీడీఓ రమేష్,, డిప్యూటీ తహసీల్దార్ యాదవ రావు,ఎంపీవో రమేష్ రెడ్డి, సీనియర్ అసిస్టెంట్ సంతోష్, పిఏసిఎస్ చైర్మన్ రామడుగు శైలజ రమేష్ రావు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మల్లేష్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నరేష్ రెడ్డి, ఏఎంసీ డైరెక్టర్ పులియా నాయక్, మాజీ ఎంపీపీ కిషన్, రెవిన్యూ ఇన్స్పెక్టర్లు ఆర్థిక, రచన, జూనియర్ అసిస్టెంట్ లు సూరజ్ కుమార్, మధు, కిరణ్, మొయిజ్, అభిలాస్, నాయకులు శివయ్య,కొమురల్లి, అంజన్న,వెంకన్న, శ్రీనివాస్,మహేందర్ రెడ్డి,స్వామి, రాజన్న, నరేష్, రంజిత్, ప్రసాద్,శరత్ రెడ్డి, నాగరాజు, గోపి, సురేందర్, రాజేశం, రాజేందర్, తదితరులు పాల్గొన్నారు..